గల్లాగురిగి

ఆరేళ్లు దాటాయి శారదకు. రెండో తరగతి పరీక్షలో మంచి మార్కులు వచ్చాయి ప్రమోషన్ ఇచ్చి నాల్గవతరగతిలోకి పంపించాడు హెడ్‌మాస్టరు. శారద తెలివి తేటలకు తలితండ్రులు చాల సంతోషించేవారు.

శారదకు మంచీ చెడ్డా కొద్ది కొద్దిగా తెలియసాగాయి. మంచి బట్టకావాలని మంకుచేసేది మల్లెపువ్వులే కావాలని మారాంచేసేది. "మాబళ్లో కమలకు వాళ్లనాన్న మంచి సంచి కొనిపెట్టాడు. నాకూ కొనిపెట్టు" అని తండ్రిని వేధించేది శారద ముగ్గుబిడ్డ అందులో చక్కగా చదువుకుంటూంది అందువల్ల వాళ్లనాన్న యేదడిగినా లేదనేవాడు కాడు

ఒకరోజున శారద బడినుండి వచ్చింది. వచ్చీరావడంతోనే పుస్తకాలసంచి గబ గబా తల్లి చేతి కందించి, తండ్రిదగ్గరకు పరుగెత్తుకుంటూ పోయింది. శారద వచ్చి మీద పడుతుందన్న సంగతి తెలిసి, తండ్రి చదువు కుంటూన్న పుస్తకాన్ని పక్కకుబెట్టి, శారదను ఆహ్వానిస్తూ వున్నట్టుగా రెండు చేతులను జాపివుంచాడు శారద "నాన్నా", అంటూ గభిలున వచ్చి వాలింది తండ్రిమీద.

"ఏమిటమ్మా బంగారుతల్లీ!" అంటూ, ముద్దుపెట్టుకొని, దగ్గరకు తీసుకున్నాడు శారదను తండ్రి.

"నాన్నా! కమలే పైసలు కూడ బెట్టుకుంటున్నది! నేనూ కూడ బెట్టుకుంటాను పైసలు".

"మంచిదమ్మా! నీ వూ కూడ బెట్టుకో!"

"పైసలు వేసుకోడానికి గురిగి కావద్దూమరి!"

"పాడుమట్టి గురిగేంఖర్మం నీకు! మంచి పెట్టెకొని పెడ్తాఏం?"

"నాకు పెట్టేమీవద్దు! నాకు కమల గురిగిలాంటి గురిగే కావాలి"

"గురిగేనమ్మా! నీ యిష్టం వచ్చింది కొనుక్కో."

"గురిగి కొనుక్కోడానికి అణా కావాలి"

"అణాకాకపోతే, రెండాలు యిస్తా! ఇంతా నీవి అయాయివ్వ లేనా?" అంటూ శారదతండ్రి నవ్వాడు.

రూపాయితీసి శారదకిచ్చాడు. శారదతల్లి "రూపాయెందుకు, అణా అయితేసరిపోదూ," అన్నది

"ఫరవాలేదులేవే! అదేదోకూడ బెట్టుకుంటుందిట," అని తండ్రి శారదరూపాయి గట్టిగా పట్టుకున్న చిన్నారిచేతిని, ముద్దుపెట్టుకున్నాడు.

కమల సహాయంతో బజారుకు పోయి ఒక మట్టిగల్లాగురిగి కొని తెచ్చుకుంది తెచ్చేతేవటంతో ఆ గురిగిని దేవునిదగ్గిర పెట్టింది. తల్లినీ తండ్రిని లాక్కుపోయింది తన గురిగిలో చెరొకపావలా వేయించి ప్రారంభోత్సవం జరిపించింది.

దువ్వెనలోకి వూడివచ్చుటకంటె, తలపై ఉండుట మేలుగదా

కేశవర్ధనితో

కేశములు రాలుట నిలుపండి వ్యాధి ప్రసవము వల్ల, క్షీణించిన జీవ తైలాలకుబదులు, కేశవర్ధనితో మీ కేశములనుపోషించండితలలోదురదను, చుండును అరికట్టి అకాలంలో నెరియుటను మాన్పించండి

కేశవర్ధనితో కేశములు పునర్జీవం పొందనివ్వండి. సువాసనకు, శుభ్రతకు షాంపూ వాడండి

కేశవర్ధని ప్రొడక్ట్సు, కోయంబత్తూరు

నేషనల్ సేల్సు & సర్వీసెస్ (సదరన్) లిమిటెడ్ బకింగ్‌హాంపేట, బెజవాడ

No 1

రోజులు గడుస్తున్నాయి. శారద గురిగిలో రోజూ-అరో బేడో పడుతుండేది. ఎన్ని పైసాలై ఉంటాయని తండ్రిని రోజూ లెక్క అడుగుతుండేది శారద. తండ్రి తమాషాగా పదిరూపాయలనేవాడు! శారద కాసేపు ఆలోచించింది, "పదిరూపాయలంటే ఎన్ని పైసలవుతాయి నాన్నా?" అని అడిగేది. "ఇన్ని" అని రెండు చేతులు దూరంగా జాపి చూపించేవాడు తండ్రి. తండ్రి బిడ్డల ముచ్చట్లను చూచి ముసి ముసినవ్వులు నవ్వేదితల్లి.

నెల నాల్గవ వారంలో బడ్డది. శారదతండ్రి ప్రతివారికు కొరకు నిరీక్షిస్తున్నాడు. పైనపైసకు తబ్బిబ్బవుతున్నాడు. బియ్యం నిండుకున్నాయని, ఆరో వారకే సరిపోతాయని ఆఫీసుకు పోయేముందు శారదతల్లి భర్తతో చెప్పింది. పాపం! ఆయన ఐదు రూపాయల చేబదులుకోసం అఖండప్రయత్నం చేశాడు. మొక్కజొన్న పుట్టలేదు.

సాయంత్రం వట్టి చేతులతో ఇంటికి వచ్చాడు. పోనీలెండి మన ఇంట్లో సజ్జలు ఉన్నాయి! మళ్లీ మీ జీతం వచ్చేవరకు, సరిపోతాయి! అన్నది శారద తల్లి.

శారద ఈ మాటలు విన్నది. తల్లినీ తండ్రిని బాగా చూచింది. కిమ్మనకుండా వంటింట్లోకి పోయి రెండు నిముషాల్లో చేతులు వెనక్కు పెట్టుకొని తిరిగి వచ్చింది. "నాన్నా! నేను సజ్జ అన్నం తినను" అని బుంగమూతి పెట్టింది శారద.

"అసలు సజ్జన్నం — ఎవరొండుతున్నారమ్మా!"

"అమ్మ అన్నది గదూ!"

"తమాషా కన్నదిలే!".

"నాకు తెలుసునాన్నా! ఇదిగో నాగల్లాగురిగి దీంట్లో చాలపైసలు ఉన్నాయిగదూ? దీన్ని పగులకొట్టి, పైసలు తీసుకపోయి, బియ్యం తీసుకురా!" అంటూ శారద, తండ్రి వద్దంటున్నా గురిగి పగులగొట్టింది. అణాలు, బేడలు, పావలాలు చిందరవందరగా, దూర దూరంగా పడ్డాయి. శారద తన చిట్టి చేతుల్తో వాటిని ఏరింది. రెండు చేతుల్తో ఆ నాణాలను తండ్రి చేతులో — బలిచక్రవర్తి వామనునికి మూడు లోకాలు దానం చేసిన మాదిరి, పోసింది.

తండ్రి శారదను కౌగలించుకున్నాడు. అతని కళ్లల్లో ఆనందబాష్పాలు నిలిచినాయి. "అమ్మా! మాబంగారు తల్లీ! నీకింత ప్రపంచజ్ఞానం వచ్చిందే!" అని శారద బుగ్గలు ముద్దెట్టుకున్నాడు.

మిథిలేక శారద ఇచ్చినడబ్బుతో ఆనాడు బియ్యంతెచ్చాడు. కాని బాధపడసాగారు. "జీతం వచ్చిన తరువాత మా అమ్మనడబ్బుకు మూడింతలు ఇస్తాను" అని నిశ్చయించుకున్నాడు. ఆరాత్రి శారద తల్లికి ఆనిమయం రహస్యంగా చెప్పాడు.

"ఇదిగో మనం కాస్త జాగర్తగా మాట్లాడుకోవాలి సుమా! మన అమ్మాడుకు అన్నీ తెలుస్తున్నాయి!. అని భార్యను హెచ్చరించాడు. పక్కనే పడుకొని ఉన్న శారద ముఖాన్ని చూచి, సగర్వంగా చిరునవ్వు నవ్వింది శారద తల్లి. ★

గ్రంథసమీక్ష

బోట్‌మన్ బోయ్

ఆంగ్లపద్యాల సంపుటి; కవి: సచ్చిదానంద్ రౌత్‌రాయ్; ప్రచురణ: ప్రభాసీ ప్రెస్, కలకత్తా. ప్రతులకు: మోడరన్ రివ్యూఆఫీస్, 120/2, అప్పర్ సర్క్యులర్ రోడ్, కలకత్తా-9. లేక—మీరా పబ్లికేషన్స్, పి. ఒ. గార్డెన్ రీచ్‌రోడ్, కలకత్తా—24. కవిగారి చిరునామా: 42, గార్డెన్‌రీచ్‌రోడ్, కలకత్తా-24. ప్రతి వెల 6-0-0.

సాచి రౌత్‌రాయ్ ఒరియా కవి. వీరు 1937 నుండి 1954 వరకూ ఒరియా, బెంగాలీభాషలలో వ్రాసిన ఖండకావ్యాలకు హరీంద్రనాథ చట్టోపాధ్యాయ, బి. సిన్హాగార్లుచేసిన ఆంగ్లానువాదాలు ఈ సంపుటిలో ప్రకటింపబడ్డాయి. రౌత్‌రాయ్‌గారు స్వయంగా ఇంగ్లీషులో వ్రాసిన పద్యాలుకూడా ఇందులో చేర్చబడ్డాయి. డా॥ కాళిదాసు నాగ్‌గారు, హరీన్ చట్టోవ్రాసిన పరిచయవాక్యాలు, బోట్‌మన్ బోయ్ పద్యాలు వ్రాయడానికి కారణమైన చరిత్రాత్మక సంఘటననుగూర్చి కవివ్రాసిన టిప్పరకూడా ఇందులో ఉన్నాయి.

ఒరిస్సాలోని స్వదేశీసంస్థానాల ప్రజలను నిరంకుశ పరిపాలననుండి విముక్తులను చేయడానికి జరిగిన పోరాటాల వాతావరణంలో, బాజీరౌత్ అనే పడవవాళ్లి కుర్రవాడు ఆ పోరాటంలో ఆత్మార్పణ చేసుకున్న సంఘటన ప్రత్యక్ష ప్రేరణకొరకా, బాజీరౌత్‌రాయ్ 'బోట్‌మన్ బోయ్' పద్యాలు 1939-1942 సంవత్సరాలలో రచించారు. ఈ పద్యాలు ప్రజలలో విశేష ప్రచారం పొందాయి. ఆ తరువాత రౌత్‌రాయ్‌గారు 1949 వరకూ జాతీయత, స్వాతంత్ర్య పిపాస, పీడితప్రజాకారుణ్యం, అభ్యుదయం మొదలగు ఆవేశాలతో నిండిన పద్యాలు రచించారు. ముఖ్యంగా 'బోట్‌మన్‌బోయ్' రచన శక్తివంతంగా వుంది. బలహీనులకు జరిగే అన్యాయాలపట్ల ఆగ్రహం, అన్యాయాలను ప్రతిఘటించి కొత్త ధర్మాన్ని ప్రతిష్ఠించాలనే ప్రబోధం ఈ పద్యాలలోవెల్లి విరుస్తోంది.

ఆత్మాహుతి చేసుకున్న పన్నెండేళ్లిపడవవాళ్లి బాలుణ్ణి ఎడతెగకుండా జరిగే స్వాతంత్ర్య సమరానికి చిహ్నంగా కవి చిత్రించారు. మిగతా సాహిత్యరూపాల